
# సీతమ్మ కోపం

పీసపాటి చంద్రశేఖర్



"తాతయ్యా! ఒక్క క్షణం ఇలా రా" మనవడి పిలుపుకి హడావుడిగా లోనికి పోబోతున్న రామ్మూర్తి ఠక్కున ఆగాడు. ముక్కు మీది నుండి జారి పోతున్న కళ్ళ జోడు పైకి నెట్టి, భుజం మీది కండువాతో సున్నితంగా ముఖం అద్దుకుని ప్రశ్నార్థకంగా చూశాడు రామ్మూర్తి.

వీధి అరుగు మీద కూర్చుని సినిమా పత్రిక తిరగేస్తున్న అతని మనుమడు గోపాలం, పుస్తకం మూసి రామ్మూర్తిని దగ్గరగా రమ్మన్నట్టు సైగ చేశాడు.

ఆదుర్దాగా ముందుకు వంగి;

"త్వరగా చెప్పరా నన్ను చంపక! ఇప్పటికే ఆలస్యం అయిందని మీ అమ్మమ్మ నా మీద కారాలూ మిరియాలూ నూరుతూ వుంటుంది" అంటూ గోపాలం పక్కన నేలకు అంటీ అంటనట్టు కూర్చున్నాడు రామ్మూర్తి.

"లోనికి పోయావో ప్రమాదం. అమ్మమ్మ అమ్మవారై పోయింది" హెచ్చరికగా చెప్పాడు గోపాలం.

"ఏం? ఎందుకట?" తన ఏభై ఏళ్ళ జీవితానుభవాన్నీ పక్కన పెట్టి అమాయకంగా ప్రశ్నించాడు రామ్మూర్తి.

"నీకు తెలిసే అలా అడుగుతావేమిటి తాతయ్యా! సాయంత్రం మీరిద్దరూ కలిసి గుడికి వెళ్దామనుకున్నారట కదా! అర్చన కూడా చేయించాలనుకున్నారట. పాపం అమ్మమ్మేమో పట్టుబట్టలు కట్టుకొని ముస్తాబయి నీకోసం ఇప్పటి వరకూ కూర్చొంది. చీకటి పడి, గుళ్ళో పంతులు గారు కూడా వెళ్ళిపోయే దాకా ఇంటికి రాకపోతే మరి అమ్మమ్మకి కోపం రాదూ!" అంటూ అసలు విషయం చెప్పి, తన పని అయినట్టుగా తిరిగి పుస్తకంలో తలదూర్చాడు గోపాలం.

రామ్మూర్తి క్షణం పాటు మౌనంగా వుండిపోయాడు. ఆమెకు ఏం సమాధానం చెప్పాలో అని తర్జన భర్జనలో పడి ఎలాగైతేనేం నెమ్మదిగా లేచి; పడక గది వైపు నడిచాడు.

అక్కడి పరిస్థితి గమనించి గది గుమ్మం వద్దనే నిలబడి పోయాడు. కట్టి విడిచిన పట్టు చీర గడప మీంచి గదిలోకి పడి, సాగిపోయే నదిలా వుంది. అక్కడి నుండే నెమ్మదిగా లోపలికి తొంగిచూశాడు. అలకబూనిన సత్యభామా మందిరంలా చిందర వందరగా వుంది గది. నలిగిన చీరతో, విడినకొప్పు ముడితో పందిరి మంచంపై అటువైపు తిరిగి పడుకొని వుంది ఆమె.

పట్టు చీర ఒబ్బిడిగా మడత పెట్టాడు. పగిలిన గాజు ముక్కలు కాలి క్రింద పడకుండా తప్పించుకుంటూ నెమ్మదిగా మంచం దగ్గరకు చేరాడు రామ్మూర్తి.

అతని రాకను గ్రహించినట్టుగా ఆమె మరింత బిగుసుకుంది.

“సీతమ్మా!” నెమ్మదిగా పలుకరించాడు.

సమాధానం లేదు.

ఒక్క క్షణం ఆగి, నెమ్మదిగా ఆమె భుజం మీద చెయ్యి వేశాడు. తక్కున విదిలించిందామె.

“ఏమయింది? ఎందుకిలా వున్నావు!”

అతని పరామర్శకు ఆమె చర్రున లేచి కూర్చొంది. ఆమె ముఖం చూసి ఉలిక్కిపడ్డాడు రామ్మూర్తి. ముఖాన దిద్దిన రూపాయి కాసంత కుంకుమ బొట్టు చెదరి నుదుటి నిండా పులుముకు పోయింది. కంటి కాటుక కన్నీటిలో కరిగి బుగ్గలపై నల్లని కాలువలు కట్టింది, ఆమె మౌనం గామా, గంభీరం గామా అతని వైపు చూస్తోంది.

తను సంజాయిషీ చెప్పుకోవలసిన ఘడియ వచ్చేసిందని గ్రహించాడు రామ్మూర్తి.

“నేను సూరీడుండగానే వచ్చేద్దామనుకున్నాను. కానీ&”

అతని మాట పూర్తికాక ముందే ఆమె గొంతు విప్పింది.

“గోవిందు నాకంతా చెప్పాడు”

“హమ్మ గోవిందూ” అనేసి నాలుక్కర్చుకున్నాడు రామ్మూర్తి.

మధ్యాహ్నం భోజనాలయిన దగ్గర్నుంచి నారాయణ ఇంట్లో పేట్ల పేక ఆడటం, గోవిందు తన దగ్గరున్న డబ్బులు పూర్తిగా పోగొట్టుకొని చీకటి పడే లోపునే రోడ్డున పడటం, అప్పటికి తనదే పై చేయిగా వుండటం గుర్తొచ్చింది.



# స్మృత్యంజలిః

గైర్వాణీ రససింధు మంథన కళా
పాండిత్య పారంగతః
తాతా “రాయ”మహోగురూత్తమ కృపా
స్వాయత్త శాస్త్రోజ్జ్వలః
రంగత్తుంగ తరంగ గాంగల హరీ
సంకాశ వాక్పాటవః
ముక్త్యర్థీతను మత్యజత్ కవిరహో!
శ్రీ మాధవాఖ్యస్సుధీః
ధ్వన్యలంకార జీవాయ మాధవాఖ్యాయ శర్మణే
స్మృత్యంజలి రయందత్తః శుద్దేన మనసామయా

— ఎస్.టి.పి.వి. రామానుజాచార్యులు

‘ఆకపి కొర్దీ నా గురించి చెప్పేశాడన్న మాట’ అని మనసులోనే గోవిందుని తిట్టుకొన్నాడు.

వెంటనే సమాధానం చెప్పటం కష్టం అయినా నెమ్మదిగా తేరుకుని,

“పోనీలే. అయిందేదో అయింది. నాది తప్పే. ఒప్పుకుంటున్నాను. ఇకలే! లేచి, వంటా వార్పూ సంగతి చూడు” అనేశాడే కాని, ఎందుకో తన మాటలు తనకే నచ్చలేదు.

“ఏం? రాత్రి భోజనాలయ్యాక కూడా కూర్చొంటారా. నాకు ఒళ్ళు మండిందంటే ఆ నారాయుడింటికి నిప్పంటించేస్తాను జాగ్రత్త. మీకు గుడీ, దైవం కన్నా పేక ముక్కలెక్కువయ్యాయన్న మాట. సరే అయితే నేను ఏ నుయ్యో గొయ్యో చూసేసుకుంటాను” అంటూ లేవ బోయింది సీతమ్మ.

“ఆగాగు” అంటూ ఆమెను వారించి, “ఆ అవసరం లేదు. నేనే ఆ పనేదో కానిచ్చేస్తాను. అలసిపోయి ఇంటికొచ్చిన భర్తంటే కాసింతైనా అభిమానం లేనప్పుడు ఇంక అనవసరం. నేనే ఏ కొండో, రైలో వెదుక్కొంటాను. వెళ్తాను” అంటూ కదలబోయిన రామ్మూర్తికి

“మంచిది, వెళ్ళండి” అన్న సీతమ్మ మాటలు గాలి విసురులా తగిలి విసిరేసిన పేక ముక్కలా బయట కొచ్చాడు.

“అమ్మమ్మ జాగ్రత్త” అంటూ మనవడికి ఒప్పగింతలు పలికేసి వడివడిగా వెళ్ళిపోయాడు రామ్మూర్తి.

* * *

రాత్రి పదయ్యింది.

సీతమ్మ తన భర్త ఇంటికి తిరిగి వస్తాడేమో అని వీధి గడప కానుకొని కూర్చుని ఎదురు చూడ సాగింది.

“ఎంత మంచివాణ్ణి తూలనాడావే సీతమ్మా! తిరిగి వస్తాడో రాడో తెలియకుంది కదే! అయినా నీకిది కొత్త కాదులే. ఎన్నోసార్లు నీ మురిపాల ముద్దుల మొగుణ్ణి కసిరి విసిరావు. ఇనుములాంటి నీ గుండెకు అయస్కాంతంలా అతగాడు అతుక్కుపోతూనే వున్నాడు. ఆ రోజు మాత్రం ఇంటికి రాడు. ఇది ఖాయం” అంటూ తనను తాను నిందించుకోసాగింది.

“ఒక్కసారి తాతగారెక్కడికెళ్ళారో చూసిరారా గోపాలం” అంటూ ఆందోళన నిండిన గొంతుతో బ్రతిమలాడింది.

“ఇంత రాత్రి పూట నేనొక్కడినే ఎక్కడని వెతకనే అసలే ఈ వూరు నాకు కొత్త. సెలవులకని మీ దగ్గరకొస్తే మీ దెబ్బలాటల మధ్య నన్ను రాయబారం నడపమనటం బాగులేదు”

“అలా అనకురా అబ్బీ! పాపం అన్నం ముద్ద కూడా ముట్టలేదురా మీ తాత. ఇంటికొచ్చిన యజమానిని ఏదో కోపంతో నిరాశపర్చాను. అసలే రాత్రి. పురుగూ పుట్రా తిరుగుతూ వుంటాయి. ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో చూసిరా నాన్నా” అంటూ కన్నీరు పొంగిపోగా ముక్కు ఎగలాగ సాగింది సీతమ్మ.

“అబ్బబ్బ! ఆపనే వెళ్తాను” అంటూ టార్చి లైటూ, చేతి కర్రా తీసుకొని బయలుదేరాడు గోపాలం.

“అమ్మా గౌరమ్మ తల్లీ! మా వారు ఇంటికొస్తే నీకు కొత్త చీర ఇస్తాను తల్లీ” అంటూ మొక్కుబడులు మొక్కుతూ కూర్చుంది సీతమ్మ.

* * *

“ఇదేంటి తాతయ్యా! ఇక్కడున్నావ్! ఈ పని చేసినందుకే కదా ఇంత గొడవయ్యింది! పద పద. అక్కడ అమ్మమ్మ అన్నం ముట్టకుండా నీకోసం బెంగ పెట్టుకుని కూర్చుంది”.

తన చేతిలోని పేక ముక్కల్ని నారాయణ కందించి, మనవడితో కలిసి ఇంటికి నడక సాగించాడు రామ్మూర్తి.

“మీ అమ్మమ్మ కోపం నాకు తెలుసురా. ఒక్కసారిగా చిచ్చుబుడ్డిలా పైకెగిరినా వెంటనే చల్లబడి నా కోసం తపించిపోతుంది. గత ముప్పై సంవత్సరాలుగా జరుగుతున్నదిదే. ఆమెను పెళ్ళయిన కొత్తలో కలహాంతరిత అంటూ ముద్దుగా పిల్చుకొనే వాడిని తెలుసా!”

“ఆవిడెవరు తాతయ్యా!”

“ఆవిడ ఒక శృంగార నాయికలే” అంటూ హుషారుగా యింటికి నడవసాగాడు రామ్మూర్తి. ●


వాత్స్యాయన కామసూత్రాలు
ధనికొండ
ఇందులో 4 జాతుల స్త్రీ వర్ణన పద్మిని, చిత్తిని, హస్తిని, శంఖిణీ మరియు చుంబన, ఆలింగన, రతికేళి మున్నగు శాస్త్రయుక్త శృంగార గ్రంథము.
బొమ్మలతో సహా వెల: 20-00
అడ్వాన్సుతో ఆర్డరు పంపేది.
బాలసరస్వతి బుక్ డిపో,
4, సుంకురామశెట్టివీధి, మద్రాస్-1



Learn Sitting at Home
JOURNALISM
Diploma Correspondence Course
Send postage 90 paise for full details and admission form.
Hindustan Institute of Communication Studies
A-136, Sudershan Park,
New Delhi - 110 015